రామనామ స్మరణ

నాగోలు రామాలయంలో శ్రీరాముడికి పూజలు నిర్వహిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

- శోభాయమానంగా ఆలయాలు
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, జనవరి 22 : అయోధ్య శ్రీరామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఆలయాలు, కాలనీలు, కూడళ్లలో శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు. నాగోలు శ్రీరామాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కమలా రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు నర్సింహా గౌడ్, సుధాకర్‌చారి, శ్రీనివాస్ రెడ్డి, బద్దం ధనుంజయ్‌గౌడ్, ఈశ్వరయ్య గౌడ్, ముత్యాలు గౌడ్, శ్రీధర్ గౌడ్, మహేందర్ గౌడ్, చింతల సురేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- ఆర్కేపురం, జనవరి 22 : దిల్‌సుఖ్‌నగర్ పుల్లారెడ్డి మెమోరియల్ స్కూల్ విద్యార్థులు రాముడు, సీత, లక్ష్మణ, హనుమ వేషధారణలో ర్యాలీ నిర్వహించారు.
- వనస్థలిపురం, జనవరి 22 : బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ తారక మహామంత్ర యజ్ఞం, శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.
- చంపాపేట, జనవరి22: కర్మన్‌ఘాట్‌లోని ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తల్లవారు జాము నుంచే బారులు తీరారు. ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, చేగిని సురేశ్‌గౌడ్, గూడూరు మధుసూదన్‌రెడ్డి, చీర తిరుమలేశ్, బీసు కంట్ల సతీశ్‌గౌడ్ బిల్లకంటి కిరణ్‌కుమార సాంబరాజు శైలజ, కళ్యాణ్, మేక యాదగిరి పాల్గొన్నారు.
- హయత్‌నగర్, జనవరి 22 : హయత్‌నగర్ పాత హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎఈడీ స్క్రీన్ ద్వారా గ్రామస్తులకు, భక్తులకు శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వీక్షించారు.
- సైదాబాద్, జనవరి 22 : మలక్‌పేట శ్రీహరిహర క్షేత్రం, సైదాబాద్ కాలనీలోని శ్రీరామాలయం, పూసలబస్తీలోని శ్రీశివాంజనేయస్వామి ఆలయంలో ఉత్సవమూర్తులకు ఉదయం అభిషేకం, వస్త్రాలంకరణ, సహస్ర నామ అర్చన, ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.
- మాదన్నపేట, జనవరి 22: సంతోష్‌నగర్‌లోని వేంకటేశ్వర స్వామి దేవాలయం,ఉప్పరిగూడ శ్రీ రామమందిరంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

దిల్‌సుఖ్‌నగర్ మారుతీ మందిర్‌లో జానకి, రాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న గాయత్రీ బుజ్జినాయుడు, గోవర్ధన్, రవీందర్

- బడంగ్‌పేట్, జనవరి 22 : అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం లార్డ్స్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.
- కందుకూరు. జనవరి 22 : కందుకూరు మండలంలో శ్రీరామ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరగడంతో మండలంలో రాముడి నామ జపం హోరెత్తింది.
- మలక్‌పేట, జనవరి 22: మూసారాంబాగ్, పాత మలక్‌పేట డివిజన్లలోని రామాలయాలు, హనుమాన్ దేవాలయాల్లో జానకి రాములకు కల్యాణ మహోత్సవాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ర్యాలీ తీస్తున్న లార్డ్స్‌విద్యార్థులు

గడ్డిఅన్నారంలోని భక్త హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గడ్డిఅన్నారం వాసులు

గడ్డిఅన్నారంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు నాగేశ్, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి

సైదాబాద్ కాలనీలోని రామాలయంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని టీవీలో వీక్షిస్తున్న భక్తులు

కుర్మగూడ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్

నీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ దంపతులు నల్ల రఘుమారెడ్డి సుమిత

శ్రీరామ తారక మంత్ర యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

హయత్‌నగర్‌లో శ్రీరాముడి జ్ఞాపికలను అందజేస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

రాముడు, సీత, లక్ష్మణ, హనుమ వేషధారణలో విద్యార్థులు

త్రిష పూజితను సత్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

త్రిష పూజితకు సత్కారం

ఆర్కేపురం, జనవరి 22 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉమెన్ యూ-23 క్రికెట్ కెప్టెన్ త్రిష పూజితను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ త్రిష పూజిత తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించడం చాలా గర్వంగా ఉందన్నారు. త్రిషా పూజిత గుజరాత్ జట్టుకు ఎన్నిక ద్వారా ఉమెన్ క్రీడాకారులకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు. భవిష్యత్తులో త్రిష పూజిత జాతీయ స్థాయి క్రికెట్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని సూచించారు. త్రిషా పూజితకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. త్రిష పూజిత తెలంగాణ రాష్ట్రం నుంచి డబ్ల్యూపీఎల్‌లో గుజరాత్ జైంట్స్ టీమ్‌కి ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, చాముండేశ్వరినాథ్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రికెట్ కోచ్ రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అంజయ్యకు ఇంటర్నేషనల్ ఎక్స్‌లెంట్ అవార్డు

కందుకూరు. జనవరి 22 : కందుకూరు మండల లయన్స్ క్లబ్ చార్టర్ కార్యదర్శి తాళ్ల అంజయ్య ఇంటర్నేషనల్ ఎక్స్‌లెంట్ అవార్డు అందుకున్నారు. డిప్యూటీ గవర్నర్ డాక్టరు మహేందర్‌రెడ్డితో కలిసి లయన్స్ క్లబ్ సేవలను విస్తరించడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎల్‌డీఐఎస్‌ఎఫ్ (ఎల్ఐసీ) ఏరియా లీడర్ నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో లయన్‌లు డాక్టరు మహేంద్ర కుమార్‌రెడ్డి, జనార్దన్, రఘు పాల్గొన్నారు.

మైనార్టీ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

ఎల్బీనగర్, జనవరి 22 : తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో వచ్చే విద్యా సంవత్సరానికి వివిధ తరగతుల్లో ప్రవేశాలకు ఫిబ్రవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎల్బీనగర్‌లోని ఆసిఫ్‌నగర్ బాయ్స్-2 మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రావణి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆన్‌లైన్‌లో www.tmreistelangana.cgg.gov.in వెబ్‌సైట్ లేదా టీఎంఆర్‌ఈఐఎస్ మొబైల్ యాప్ లేదా నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆసిఫ్‌నగర్ మైనార్టీ బాయ్స్ స్కూల్‌లో 5, 6, 7, 8 తరగతులతోపాటు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులో చేరడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలను ఎల్బీనగర్‌లోని ఎస్‌బీఐ బిల్డింగ్‌లో ఉన్న మైనార్టీ పాఠశాలలో లేదా 7995057883, 9948383471 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ శ్రావణి కోరారు.

హస్తినాపురం ద్వారకానగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అభివృద్ధి విషయంలో రాజీపడం

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జనవరి 22 : ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని పలు కాలనీల్లో రూ.2.91 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నా అభివృద్ధి మాత్రం కొనసాగిస్తామన్నారు. సీఎంను నేరుగా కలిసి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. జడ్పీ రోడ్‌లో బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. తనను మరోసారి ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆర్‌కేఆర్ ఎన్‌క్లేవ్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అందోజు సత్యం చారి, నాయకులు కంచర్ల శివారెడ్డి, రఘుమారెడ్డి, మహ్మద్ సయీద్ పాషా, నాగిరెడ్డి, ద్వారకానగర్ కాలనీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, కార్యదర్శి మోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, ఆర్‌కేఆర్ ఎన్‌క్లేవ్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి జంగారెడ్డి, తిరుపతిరెడ్డి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా కూల్చివేతలు

బడంగ్‌పేట, జనవరి 22: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు శిఖం పరిధిలో 'కబ్జాలపై హైడ్రామా అనే కథనానికి స్పందించిన అధికారులు కొంత మేరకు మాత్రమే అక్రమణలను తొలగించారు. ప్రైవేట్ వ్యక్తులు నడిపిస్తున్న నర్సరీలు, ఇంకా కొన్ని నిర్మాణాలు అలానే ఉన్నాయి. బాలాపూర్ తాసీల్దార్ మాధవిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ ఆధ్వర్యంలో ఒక షెడ్ పై ఉన్న కప్పును మాత్రమే తొలగించారు. తూతూ మంత్రంగా పై కప్పు తొలగించి తమ పని అయిపోయిందని చేతులు దులుపుకున్నారు. ఫిర్యాదు దారులు మాత్రం నర్సరీ చుట్టూ వేసిన పెన్సింగ్, రూమ్‌లు అలానే ఉన్నాయంటున్నారు. ఒక షెడ్డును తొలగించిన ఆర్ఐ మొత్తం తొలగించినట్లు తాసీల్దార్‌కు చెప్పడం పై అనుమానాలకు తావిస్తుంది. శిఖం భూమి ఎక్కడి వరకు ఉన్నదన్న అంశం పై అధికారులు నిర్ధారించలేక పోతున్నారు. అధికారులు చందన చెరువును సర్వే చేస్తే అనేక అక్రమ నిర్మాణాలు బయట పడే అవకాశాలు ఉన్నాయని ఫిర్యాదు దారులు పేర్కొంటున్నారు. ఆక్రమణ దారులు నకిలీ పత్రాలను సృష్టించడానికి వెనుకడుగు వేయడం లేదు. ప్రస్తుతం సూచిక బోర్డులు అందుబాటులో లేవని త్వరలోనే బోర్డులు ఏర్పాటు చేస్తామని తాసీల్దార్ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 22 : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డీఈఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ చంచల్‌గూడ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు,11కేవీ ఇస్మాయా బజార్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11కేవీ షా కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు, 11కేవీ కుర్మగూడ,11కేవీ గుడిబౌలి ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు, 11కేవీ పూలతోట ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు, 11కేవీ చావునీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి సత్కారం

కందుకూరు. జనవరి 22 : ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మొదటి సారిగా అన్నోజిగూడకు రావడంతో సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ , ఉప సర్పంచ్ స్వరూప, వార్డు మెంబర్లు అరుణ కృష్ణ, గొర్రెంకల సమత రామకృష్ణ, సువర్ణ మహేందర్,జక్కుల మహేందర్, అంజి, గణేశ్, సురేశ్ నాయక్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమెకు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్న కేంద్రం

కందుకూరు. జనవరి 22 : కేంద్ర ప్రభుత్వం మత రాజకీయాలను ప్రోత్సహిస్తుందని రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గల పాషా నరహరి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం)ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీ నుంచి సీఐటీయూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం కార్మిక, కర్షక, వ్యతిరేఖ విధానాలను అవలంభిస్తూ దేశంలో పేదరికాన్ని పెంచి పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల మాజీ కార్యదర్శి కుమార్, సీఐటీయూ మండల కన్వీనరు బుట్టి బాల్‌రాజ్, నాయకులు శేఖర్, సత్తయ్య, యాదయ్య, జంగయ్య, శ్రీకాంత్, శ్రీధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనపై విశ్వాసం పోయింది

- ఆరు గ్యారంటీలను నెరవేర్చాలి
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- అన్నోజిగూడలో పంచాయతీ భవనం ప్రారంభం

అన్నోజిగూడలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు. జనవరి 22 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్నోజిగూడ గ్రామంలో రూ, 10 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ. 10 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఉన్న పాలన చాతుర్యం కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని అన్నారు. రాష్ట్ర మంత్రులు పాలన వదిలేసి కేసీఆర్‌ను తిట్టడానికే ప్రాధాన్యం ఇస్తున్నారని , రోజూ మనీ క్యాబినేట్ మీటింగ్‌లతో కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. రోజు పనిగట్టుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు. రైతు బంధు డబ్బులు రాక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తక్షణమే సీఎం రేవంత్‌రెడ్డి రైతు బంధు డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనపై ప్రజలకు విశ్వాసం పోతుందన్నారు. గ్రామాల్లో ఏ చెరువును చూసిన చెట్టును చూసిన కేసీఆరే గుర్తుకు వస్తారని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి సహకరిస్తామన్నారు. నియోజకవర్గానికి రూ. 7,500 కోట్ల నిధులను కేసీఆర్ మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం రద్దుచేసిందని తెలిపారు. సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, గంగాపురం లక్ష్మీనర్సింహా రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి గొర్రెంకల రామకృష్ణ ముదిరాజ్, డాక్టరు జంగయ్య, ప్రశాంత్‌చారి, సర్పంచ్‌లు కాకి ఇందిరమ్మ , బుడ్డొల్ల నరేందర్‌గౌడ్, డైరెక్టరు పొట్టి ఆనంద్, పారిజాతం పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి

వనస్థలిపురం, జనవరి 22 : హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. పోటీ చేసిన రెండు ప్యానెళ్లు సాధారణ ఎన్నికలను తలపించేలా ప్రచారం నిర్వహించారు. కాలనీలో మొత్తం 569 ఓట్లు ఉండగా 539 ఓట్లు పోలయ్యాయి. మాజీ అధ్యక్షుడు మణిపాల్ రెడ్డిపై 191ఓట్ల మెజార్టీతో చంద్రమోహన్‌రెడ్డి గెలుపొందారు. కార్యదర్శిగా సుబ్బారావు 132 ఓట్లు, కోశాధికారిగా జితేందర్‌రెడ్డి 200 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన నాయకులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అనంతరం కాలనీలో పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

ఫిట్‌నెస్ లేని వాహనాలపై చర్యలు

మలక్‌పేట, జనవరి 22: ఫిట్‌నెస్ లేని వాహనాలను రోడ్లపై తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్‌జోన్ ఆర్టీవో సుభాశ్‌చంద్రారెడ్డి ఆటోడ్రైవర్లను హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మూసారాంబాగ్‌లోని ఈస్ట్‌జోన్ ఆర్టీవో కార్యాలయం వద్ద ఆటో రిక్షా డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఆటోడ్రైవర్లు సామర్థ్యానికి మించి పాఠశాల విద్యార్థులను, ప్యాసింజర్లను ఆటోల్లో ఎక్కించుకోవద్దని సూచించారు. ప్రతి వాహనానికి ఫిట్‌నెస్, బీమా, పొల్యూషన్ పత్రాలు తప్పక ఉండాలన్నారు. పిల్లలను డ్రైవర్ పక్కన కూర్చోబెట్టుకోరాదని, పుస్తకాల బ్యాగులు, టిఫిన్ బాక్స్‌లు, నీళ్ల బాటిళ్లు బయటికి వేలాడదీయవద్దన్నారు. అనంతరం ఎంవీఐ రమేశ్‌బాబు బాబు మాట్లాడుతూ ఫిట్‌నెస్, బీమా, పొల్యూషన్ పత్రాలను నిర్ణీత సమయం లోపుగా రెన్యూవల్ చేసుకోవాలన్నారు. నరేంద్ర పాల్‌సింగ్, ఉమ, అరుణ, మున్నీ, ఏఎంవీఐలు రజనీ, సైదా ఏఓలు విజయ్, ప్రవీణ్, మధుకర్, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది గిరి బాబు, మహ్మద్ గౌస్, సుజాతదేవి, శైలజ, విమలాకుమారి, శైలజ, ఎంఎం బేగ్, శ్రీకాంత్, వినయ్, అరుణ, విజయ, అరుణ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఈస్ట్‌జోన్ ఎంవీఐలు రమేశ్‌బాబు, అరుణ

ఆర్థిక సహాయం

కందుకూరు. జనవరి 22 : ప్రభాకర్ ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్యకు తోటి స్నేహితులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిధిలోని లేమూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ప్రభాకర్ కుటుంబానికి రూ. 56వేలు అందజేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

బాచుపల్లిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ శ్రీనివాస్

కందుకూరు. జనవరి 22 : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పరిరక్షించాలని బాచుపల్లి సర్పంచ్ శ్రీనివాస్ కోరారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఉప సర్పంచ్ ప్రేమలత బాల్‌రెడ్డి, పంచాయతీ సభ్యులు విన్సెంట్‌రెడ్డి, టీఏ బొక్క బాల్‌రెడ్డి, యూత్ నాయకులు వినోద్‌గౌడ్, యాదగిరిగౌడ్, మధుసూదన్‌రెడ్డి పంచాయతీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.